
CONYBIO
CONYBIO FIR MEN'S SOCKS
WELLNESS IN EVERY STEP
ADVANCED FIR TECHNOLOGY
for further info n
order dial 8374043649

తెహెలా 1
ప్రతి వార్త సంచలనం


స్వర్ణగిరి
MONDAY TO FRIDAY
DARSHANAM TIMINGS
SATURDAY & SUNDAY

హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 254 గురువారం 15 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

హైదరాబాద్‌లో సమాఖ్య బిజినెస్ సమ్మిట్..

రాష్ట్రాభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను చేస్తామన్న సీఎం
దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యమని వెల్లడి
కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయాలని వ్యాఖ్య

2047వ సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో 'సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక ప్రగతిపై తమ ప్రభుత్వ దార్శనికతను వివరించారు. - మిగతా2లో

సర్‌కు వ్యతిరేకంగా 2 లక్షల మందితో మార్చ్



సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ దసరా తర్వాత హైదరాబాద్‌లో రెండు లక్షల మందితో మార్చ్‌తో పాటు భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. దక్షిణాదిలో అధికారంలో ఉన్న రెండు రాష్ట్రాల్లో సభలు నిర్వహించాలని పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకుందని చెప్పారు. బుధవారం నాంపల్లిలోని గాంధీ భవన్‌లో విలేకర్లతో టీపీసీసీ చీఫ్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మహిళా జర్నలిస్టులను అవమానించారంటూ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చౌకబారు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. - మిగతా2లో

దేశంలో 96 శాతం మంది ముస్లింలు.. కానీ, హిజాబ్ పై ఆంక్షలు

అజర్‌బైజాన్‌లో స్కూల్ యూనిఫాం నిబంధనల సవరణతో హిజాబ్ పై వివాదం
హిజాబ్ ధరించిన విద్యార్థినులు, టీచర్లను పాఠశాలల్లోకి రానివ్వని యాజమాన్యాలు
ప్రభుత్వ నిర్ణయం పై దేశవ్యాప్తంగా నిరసనలు, తరగతుల బహిష్కరణ



గత రెండు వారాల్లోనే 5వేలకు పైగా ఫేక్ సోషల్ మీడియా ఖాతాల సృష్టి

భారత్ పై పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ 'డిజిటల్ జిహాద్'ను తీవ్రతరం చేసింది. దేశంలో జరుగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) నిరసనలను ఆసరాగా చేసుకుని, హింసను ప్రేరేపిం చేందుకు భారీ కుట్రకు తెరలేపింది. గత రెండు వారాల్లోనే సుమారు 5,000కు పైగా నకిలీ సోషల్ మీడియా ఖాతాల ను సృష్టించి,భారత భద్రతా బలగాలు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విష ప్రచారాన్ని - మిగతా2లో



వచ్చే బతుకమ్మ నాటికి ఇందిరమ్మ ఇళ్ల అప్పగింత



ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయ వివక్షకు తావులేదని, అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అర్హులైన పేదలందరికీ ఇళ్లు కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మేడ్చల్ నియోజక వర్గంలోని పోచారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందిరమ్మ టవర్స్ పనులకు 23 నియోజకవర్గాల్లో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. - మిగతా2లో

కిడ్నీలో రాయికి చికిత్స..

ప్రాణాలు కోల్పోయిన ఎల్ఎల్‌బీ గోల్డ్ మెడలిస్ట్

సికింద్రాబాద్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో యువ న్యాయవాది ఐశ్వర్య మృతి
ప్లేట్‌లెట్లు పడిపోయి బ్రెయిన్ హెమరేజ్‌తో మరణించారని ఆసుపత్రి వివరణ
ఆసుపత్రి ఎదుట న్యాయవాదులు, కుటుంబ సభ్యుల ఆందోళన
విచారణ జరపాలని ఆరోగ్య శాఖ మంత్రిని కోరిన న్యాయవాదులు



డ్రైవింగ్ చేస్తూ సినిమా చూస్తున్న ఆటో డ్రైవర్ వీడియోపై వీసీ సజ్జనార్ స్పందన



ఇది క్షమించరాని నేరం, నడుస్తున్న మృత్యుశకటం అంటూ తీవ్ర ఆగ్రహం
ప్రమాదకర డ్రైవింగ్ కింద భారీ జరిమానా, లైసెన్స్ రద్దు తప్పదని హెచ్చరిక
ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, డ్రైవర్‌ను ప్రశ్నించాలని సూచన
వీడియోలోని ఆటోను గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశం



యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం

రానున్న యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నేపథ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పశుగ్రాసంగా వినియోగించేలా చూడాలని సూచించారు.

- మిగతా2లో

హైదరాబాద్‌లో సమాఖ్య బిజినెస్ సమ్మిట్..

హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో 'సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక ప్రగతిపై తమ ప్రభుత్వ దార్శనికతను వివరించారు. ఈ భారీ లక్ష్య సాధనలో భాగంగా 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్ర ప్రగతి ప్రణాళికలు ఉన్నాయని, ఈ లక్ష్య సాధనకు కేంద్ర, రాష్ట్రాల సహకారం అవసరమని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని... అభివృద్ధి విషయంలో కాదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం 'CURE, PURE, RARE' అనే త్రిముఖ వ్యూహాన్ని అమలు చేయనున్నట్లు వివరించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఐటీ, సేవల కోసం 'కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ' , ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య తయారీ రంగం కోసం 'పెరీ-అర్బన్ రీజియన్ ఎకానమీ' , మిగిలిన ప్రాంతాల్లో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ కోసం 'రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ' జోన్లను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉందని, దీన్ని 10 శాతానికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. హైదరాబాద్‌కు ఉన్న 400 ఏళ్ల కాస్మోపాలిటన్ సంస్కృతిని గుర్తుచేస్తూ, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. యువత, మహిళలు పారిశ్రామిక రంగంలోకి ఎక్కువగా రావాలని పిలుపునిచ్చారు. సమఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఈ రెండు రోజుల సదస్సు జరుగుతుండగా, ప్రారంభోత్సవంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సర్‌కు వ్యతిరేకంగా 2 లక్షల మందితో మార్చ్

బుధవారం నాంపల్లిలోని గాంధీ భవన్‌లో విలేకర్లతో టీపీసీసీ చీఫ్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మహిళా జర్నలిస్టులను అవమానించారంటూ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చౌకబారు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు రాహుల్ గాంధీ షూ లేస్ కట్టారని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ మొలకెత్తడానికి మాజీ ప్రధాని వాజ్‌పేయ్, కేంద్ర మాజీ మంత్రి సుష్మాస్వరాజ్ కారణమని గుర్తు చేశారు. వాళ్లు లేకుంటే బీజేపీ మొలకెత్తేదా? అని వ్యంగ్యంగా అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తామంటే ఎట్లా? అంటూ కేంద్రంలో మోదీ ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. బీజేపీ మతతత్వ పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పోరాడిన వారికి తాము మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. సీజేపీ, ఇండియా కూటమి ఎవరికి వారే పోరాటం చేస్తున్నాయని వివరించారు. ప్రజాస్వామ్యంలో భాషపై గౌరవం ఉండాలని టీపీసీసీ చీఫ్ చెప్పారు. గత 15 ఏళ్ల నుంచి ఆర్టీసీ ఎన్నికలు లేవని.. అందుకే వాటిని నిర్వహించామని తెలిపారు. ఓడినా గెలిచినా ఆ సంస్థ కార్మికుల శ్రేయస్సుకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎన్నికల్లో విజయం కోసం సీరియస్‌గా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డితో పట్టబద్రుల ఎన్నికల సమావేశం ఉంటుందని అన్నారు. దీనికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతారని అన్నారు. ఎర్రవల్లిలో 45 ఎకరాలు ఎవరి కబ్జాలో ఉన్నాయో విచారణ జరుగుతుందని తెలిపారు. టీఆర్ఎస్ చీఫ్ కవిత.. తన ఫ్యామిలీ గురించి ఎక్కువ వాస్తవాలు చెబుతుందని గుర్తు చేశారు. కవిత మాట్లాడే వాస్తవాలు అన్ని ప్రజలకు అర్థమవుతున్నా యని చెప్పారు. ఫాంహౌస్‌ల మీద దాడి చేయాలన్నది తమ అభిమతం కాదని అన్నారు. నీతిమంతులమని చెప్పుకుంటున్న వాళ్ల గురించి ప్రజలకు అసలు విషయాలు తెలియాలని ఫాంహౌస్ విజిట్ అని వివరించారు. అయోధ్య మందిరానికి భూమి పూజ చేసింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. రాజకీయాల కోసం మతాల మధ్య చిచ్చు పెడుతున్నారంటూ బీజేపీ నేతలపై మండిపడ్డారు. రాముడికి రాజకీయాలకు ఏమిటి సంబంధమని ఆయన ప్రశ్నించారు. సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ చేసిన తప్పిదాలు ఆధారాలతో సహా బయట పడుతున్నాయని వివరించారు. 2029లో ఎవరు ఓడిపోతారో ప్రజలు చెబుతున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశం ప్రమాదంలో ఉందని తెలిపారు. బీజేపీ పాలనలో సామాన్యులకు ఏమి జరగలేదని చెప్పారు. సంపన్నులకు మాత్రమే లక్షల కోట్ల రూపాయిల రుణాలు మాఫీ చేశారని వివరించారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న సింగరేణి గర్జనకు అర్థం లేదని మండిపడ్డారు. సింగరేణి కార్మికులకు సంస్థ ఫలాలు తాము ఇస్తున్నామని తెలిపారు. ఎల్ నినో అనేది ప్రకృతి ప్రభావమని వివరించారు. 10 ఏళ్లు కేసీఆర్ ప్రతి దాన్ని రాజకీయం చేశారని చెప్పారు. కేసీఆర్ సెంటిమెంటును రెచ్చగొట్టి టైం పాస్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మంచి మెజార్టీతో గెలిచి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడ్డవారికి న్యాయం జరగాలనే కార్పొరేషన్ పదవులు ఆలస్యం అవుతున్నాయని వివరించారు. దసరా నాటికి వాటిని భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

కిడ్నీలో రాయికి చికిత్స.. ప్రాణాలు కోల్పోయిన ఎల్ఎల్బీ గోల్డ్ మెడలిస్ట్

సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ యువ న్యాయవాది మృతి చెందారు. కిడ్నీలో రాయికి చికిత్స పొందుతూ 28 ఏళ్ల ఐశ్వర్య మంగళవారం కన్నుమూశారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఆమె ప్రాణాలు కోల్పోయిందని కుటుంబ సభ్యులు, తోటి న్యాయవాదులు తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆందోళనకు దిగారు. ఎల్ఎల్బీలో గోల్డ్ మెడల్ సాధించిన ఐశ్వర్యకు ఇటీవలే వివాహమైంది. కడుపు నొప్పితో బాధపడుతుండటంతో ఆమెను అక్టోబరు 6న ఆసుపత్రిలో చేర్పించారు. పరీక్షలు చేసిన వైద్యులు కిడ్నీలో 2 మిల్లీమీటర్ల పరిమాణంలో రాయి ఉందని, దానికి సర్జరీ అవసరమని చెప్పారని కుటుంబం చెబుతోంది. వాస్తవానికి అంత చిన్న రాయి మందులతోనే కరిగిపోతుందని, కానీ ఆసుపత్రి యాజమాన్యం శస్త్రచికిత్స చేయాలని ఒత్తిడి చేసి, ప్రాథమికంగా రూ.3 లక్షలు కట్టించుకుందని ఆరోపించారు. చికిత్స సమయంలో ఐశ్వర్య రక్తపోటు ఒక్కసారిగా పడిపోవడంతో ఆమెను మెడికల్ ఐసీయూకి తరలించినట్లు వైద్యులు తెలిపారు. యాంటీబయాటిక్స్ ఇచ్చినా ఆమె పరిస్థితి మెరుగుపడలేదని, 80 శాతం బ్రెయిన్ డెడ్ అయిందని కుటుంబానికి సమాచారం ఇచ్చారు. అనంతరం ఆమె మరణించారు. ఈ ఘటనపై ఆసుపత్రి వర్గాలు స్పందిస్తూ... కిడ్నీ నుంచి మూత్రనాళానికి వెళ్లే మార్గంలో పెద్ద రాయి అడ్డుపడటంతోనే శస్త్రచికిత్స చేశామని తెలిపాయి. ఆ తర్వాత ఇన్ఫెక్షన్ సోకి, ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గిపోయి, మెదడులో రక్తస్రావం (బ్రెయిన్ హెమరేజ్) కావడంతో మరణం సంభవించిందని వివరించాయి. ఐశ్వర్య మరణంతో కుటుంబ సభ్యులు, తోటి న్యాయవాదులు ఆసుపత్రి ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. బాధ్యులైన వైద్యులను వెంటనే అరెస్ట్ చేయాలని, ఘటనపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలువురు సీనియర్ న్యాయవాదులు తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మొత్తం చికిత్స కోసం రూ.7 లక్షల నుంచి రూ.9 లక్షల వరకు ఖర్చు చేసినట్లు కుటుంబం చెబుతోంది. కిడ్నీలో రాయి పరిమాణం, శస్త్రచికిత్స ఆవశ్యకత, మరణానికి దారితీసిన పరిస్థితులపై కుటుంబం, ఆసుపత్రి ఇస్తున్న పరస్పర విరుద్ధమైన వాదనలతో గందరగోళం నెలకొంది.

డ్రైవింగ్ చేస్తూ సినిమా చూస్తున్న ఆటో డ్రైవర్ వీడియోపై వీసీ సజ్జనార్ స్పందన

డ్రైవింగ్ చేస్తూ సినిమా చూడటం, చెవులకు హెడ్‌ఫోన్స్ పెట్టుకోవడం వంటి నిర్లక్ష్యపూరిత చర్యలపై హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ తీవ్రంగా స్పందించారు. ఓ ఆటో డ్రైవర్ ఒకేసారి రెండు ఫోన్లు వాడుతూ, చెవులకు హెడ్‌ఫోన్స్ పెట్టుకుని సినిమా చూస్తూ వాహనం నడుపుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆ డ్రైవర్‌ను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక నెటిజన్ పంపిన ఈ వీడియోపై సజ్జనార్ తన 'ఎక్స్' ఖాతాలో స్పందించారు. "రెండు కళ్లకు ఎదురుగా రెండు ఫోన్లు, ఒక దాంట్లో నావిగేషన్, మరో దాంట్లో సినిమా, చెవులకు పెద్ద హెడ్‌ఫోన్లు. ఇది చూడటానికి గేమింగ్ విన్యాసంలా ఉన్నా, ప్రయాణికుల పాలిట నడుస్తున్న మృత్యుశకటం" అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. డ్రైవింగ్ సమయంలో క్షణకాలం దృష్టి మళ్లినా ఘోర ప్రమాదాలు జరుగుతాయని ఆయన హెచ్చరించారు. ఇలా సినిమా చూస్తూ వాహనం నడపడం కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాదని, క్షమించరాని నేరమని స్పష్టం చేశారు. మోటార్ వెహికిల్ యాక్ట్ ప్రకారం ఇది 'ప్రమాదకర డ్రైవింగ్' కిందకు వస్తుందని, దీనికి భారీ జరిమానాతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. వినోదం కోసం ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెట్టవద్దని, ఆటోను థియేటర్‌గా మార్చి జీవితాలకు 'ది ఎండ్' కార్డు వేయొద్దని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో ప్రయాణికులు కూడా అప్రమత్తంగా ఉండాలని సజ్జనార్ సూచించారు. డ్రైవర్ ఫోన్ చూస్తున్నా, హెడ్‌ఫోన్లు పెట్టుకున్నా మౌనంగా ఉండవద్దని, వెంటనే ప్రశ్నించి వారించాలని కోరారు. వారు వినని పక్షంలో డయల్ 112కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో, వీడియోలో కనిపించిన టీజీ15యూ2657 నంబర్ గల ఆటో డ్రైవర్‌ను గుర్తించి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులను ఆదేశించినట్లు సజ్జనార్ వెల్లడించారు.

యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం

ఈ నేపథ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పశుగ్రాసంగా వినియోగించేలా చూడాలని సూచించారు. అవసరమైతే ఖరీఫ్ పశుగ్రాసాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పశు గ్రాసం అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ వ్యవసాయంలో ఏఐ, శాటిలైట్ టెక్నాలజీకి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జర్మనీ ప్రతినిధులతో డిజిటల్ వ్యవసాయ సాంకేతికతపై చర్చలు జరిపినట్లు వివరించారు. శాటిలైట్ డేటాతో నేలలోని పోషకాల లభ్యత అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకేసారి 70 లక్షల మంది రైతులకు మట్టి పోషకాలపై సమాచారం అందించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు. ప్రతి 12 రోజులకు ఎరువుల వినియోగంపై సమగ్ర సమాచారం అందించే అవకాశం ఉందని అన్నారు. అధిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొత్త సాంకేతికత కచ్చితత్వం, విశ్వసనీయతను శాస్త్రీయంగా పరిశీలించాల్సి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సాగు ఖర్చుల తగ్గింపునకు డిజిటల్ వ్యవసాయం ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, యాంత్రీకరణ, గోదాముల నిర్మాణాల పై సుదీర్ఘంగా చర్చించారు.

వచ్చే బతుకమ్మ నాటికి ఇందిరమ్మ ఇళ్ల అప్పగింత

మేడ్చల్ నియోజకవర్గంలోని పోచారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందిరమ్మ టవర్స్ పనులకు 23 నియోజకవర్గాల్లో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా ఫ్లాట్లు కేటాయిస్తామని, లబ్ధిదారులకు ఫ్లాట్‌తో పాటు భూమిలో వాటాకు సంబంధించిన హక్కులు కూడా కల్పిస్తామని చెప్పారు. అంతేకాకుండా, ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించడమే లక్ష్యమని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు చెప్పారు. అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇళ్లను కేటాయిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.440 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

దేశంలో 96 శాతం మంది ముస్లింలు..

కానీ, హిజాబ్ పై ఆంక్షలు

అజర్‌బైజాన్‌లో పాఠశాల యూనిఫాం నిబంధనల్లో చేసిన ఒక మార్పు తీవ్ర వివాదానికి, ఉద్రిక్తతలకు దారితీసింది. 2026 సెప్టెంబర్ 21న ఆ దేశ కేబినెట్ ఆఫ్ మినిస్టర్స్ చేసిన సవరణల ప్రకారం.. పాఠశాలల్లో హిజాబ్ ధరించిన విద్యార్థినులు, ఉపాధ్యాయులను లోపలికి అనుమతించడం లేదు. ఈ నిబంధన ఎక్కడా హిజాబ్‌ను నేరుగా నిషేధించకపోయినా 'లౌకిక విద్యా సూత్రాలకు విరుద్ధమైన' దుస్తులను అనుమతించబోమని పేర్కొంది. దీని ఫలితంగా, దేశవ్యాప్తంగా అనేక పాఠశాలల్లో హిజాబ్ ధరించిన వారిని గేటు వద్దే నిలిపేశారు. ఈ పరిణామంపై అజర్‌బైజాన్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనలు చేపట్టారు. పలుచోట్ల విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. పాఠశాలల్లోకి అనుమతించకపోవడంతో కన్నీరు పెట్టుకుంటున్న విద్యార్థినుల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు టీచర్లు విద్యార్థులకు సంఘీభావంగా పాఠశాల బయటే తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ మీడియా ఏజెన్సీ కథనం ప్రకారం.. లౌకిక సూత్రాలకు అనుగుణంగా యూనిఫాంలను ప్రామాణీకరించడానికే ఈ మార్పులు చేశామని ప్రభుత్వం చెబుతోంది. ఈ నిరసనల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించారన్న ఆరోపణల తో 37 మందిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. రాజ్యాంగం ప్రకారం అజర్‌బైజాన్ లౌకిక దేశమే అయినా.. జనాభాలో సుమారు 96 శాతం మంది ముస్లింలు ఉన్నారు. ఈ నేపథ్యంలో మత స్వేచ్ఛను, విద్యా హక్కును ఈ నిబంధనలు కాలరాస్తున్నాయని విమర్శకులు ఆరోపిస్తున్నారు. ఈ వివాదం పై టర్కీ మాజీ సీహెచ్‌పీ నేత కెమల్ కిలిసిదరోగ్లు స్పందించారు. ఒకప్పుడు టర్కీలో కూడా ఇలాంటి ఆంక్షలు ఉండేవని గుర్తుచేస్తూ, మహిళలు తమ దుస్తులను ఎంచుకునే స్వేచ్ఛను ఇవ్వాలని అజర్‌బైజాన్ ప్రభుత్వానికి సూచించారు.ఈ వివాదానికి ముగింపు పలకాలని సూచించారు.

గత రెండు వారాల్లోనే 5వేలకు పైగా ఫేక్ సోషల్ మీడియా ఖాతాల సృష్టి

గత రెండు వారాల్లోనే సుమారు 5,000కు పైగా నకిలీ సోషల్ మీడియా ఖాతాలను సృష్టించి, భారత భద్రతా బలగాలు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విష ప్రచారాన్ని ఉధృతం చేసినట్లు భారత నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ ఫేక్ ఖాతాల ప్రధాన లక్ష్యం నిరసనల్లో పాల్గొంటున్న యువతను రెచ్చగొట్టడమేనని 'ఇంటెలిజెన్స్ బ్యూరో' (ఐబీ) అధికారి ఒకరు తెలిపారు. పోలీసుల లాఠీఛార్జ్, కాల్పులు, భాష్పవాయువు ప్రయోగం వంటి అబద్ధాలతో కూడిన పోస్టులను సృష్టించి సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారు. దీని ద్వారా యువతను హింస వైపు మళ్లించి, దేశవ్యాప్తంగా అశాంతిని సృష్టించాలన్నది ఐఎస్ఐ వ్యూహంగా కనిపిస్తోందని ఆయన వివరించారు. ఈసారి ఐఎస్ఐ తన కార్యకలాపాల శైలిని మార్చిందని దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. గతంలో రావల్పిండి, ఇస్లామాబాద్ వంటి ప్రధాన కేంద్రాల నుంచి ఫేక్ న్యూస్ వ్యాప్తి చేసేవారు. దీంతో వారిని గుర్తించడం సులభమయ్యేది. కానీ, ఇప్పుడు భింబర్, రావల్‌కోట్, సియాల్‌కోట్, పెషావర్ వంటి అనేక చిన్న పట్టణాలకు తమ కార్యకలాపాలను విస్తరించారు. స్థానికులను నియమించుకుని వారి ద్వారా సోషల్ మీడియా ఖాతాలు తెరిపించి, తాము అందించిన సమాచారాన్ని పోస్ట్ చేయిస్తున్నారు. ఈ పోస్టుల వ్యాప్తిని పెంచేందుకు విదేశాల్లోని యూజర్లను కూడా ట్యాగ్ చేయాలని సూచిస్తున్నారు. ఈ ఫేక్ న్యూస్ ఎంత ప్రమాదకరంగా ఉందంటే, ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా తప్పుడు ప్రచారం చేశారు. ఢిల్లీలో పోలీసుల కాల్పుల్లో రాహుల్ గాయపడినట్లు కొన్ని ఖాతాల్లో పోస్ట్ చేశారు. ఈ వార్తతో కాంగ్రెస్ మద్దతుదారులను రెచ్చగొట్టి, దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఆందోళనలు సృష్టించేందుకు ప్రయత్నించారు. అంతేకాకుండా, 'ఆపరేషన్ గ్రౌండ్ వైర్' పేరుతో కొందరు భారతీయులకు డబ్బులు చెల్లించి, వారి ద్వారానే భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా కంటెంట్ సృష్టింపజేస్తున్నట్లు కూడా నిఘా వర్గాలు గుర్తించాయి. భారత ఫ్యాక్ట్-చెక్ సంస్థలు ఈ వార్తలను నకిలీవని తేల్చేలోపే, జరగాల్సిన నష్టం జరిగిపోతోందని, ప్రజల అభిప్రాయాలను ప్రభావితం చేయడంలో ఐఎస్ఐ విజయవంతమవుతోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సంపాదకీయం

జ్ఞానేశ్ కుమార్.. రోజురోజుకీ భారం!



హనుమంతుడు తొలుత అశోక వనాన్ని ధ్వంసం చేశాడు. తర్వాత కింకరుల్ని హతమార్చాడు. జంబుమాలీ, మంత్రి కుమారులు, సేనాధిపతులూ కుప్పకూలిపోయారు. రావణుడి కుమారుడు అక్షకుమారుడినీ బండకేసి కొట్టి చంపాడు. చివరకు ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రం ప్రయోగించిన తరువాతే హనుమంతుడి ప్రతాపం తగ్గింది. గత రెండు, మూడు నెలలుగా దేశ రాజధానిలో చోటుచేసుకుంటున్న దృశ్యాలు చూస్తుంటే వాల్మీకి రామాయణంలోని సుందరకాండ ఘట్టాలు గుర్తుకు వస్తున్నాయి. జూలై--ఆగస్టు నెలల్లో ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని కాక్రోచ్ జనతా పార్టీ ఉక్కిరిబిక్కిరి చేసింది. అనేక ఎన్నికల యుద్ధాల్లో ఆరితేరిన ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర మంత్రిమండలి నుంచి తొలగించడం మోదీకి అనివార్యమయింది. భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ అక్టోబర్ 10న జంతర్ మంతర్ వద్ద మళ్లీ నిరసనకు పూనుకుంటామని సీజేపీ ప్రకటించేసరికి మోదీ సర్కార్ అప్రమత్తమైంది. రెండు రోజుల ముందే సరిహద్దు భద్రతా దళాలు, సాయుధ పోలీసు బలగాలు, కేంద్ర రిజర్వు పోలీసు బలగాలు, పారామిలటరీ దళాలు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ రంగంలోకి దిగాయి. దాదాపు 50వేల మంది భద్రతా సిబ్బందికి తోడుగా ప్రైవేట్ దళాలు కూడా చేరాయని అంచనా. అడుగడుగునా బారికేడ్లు. పోలీసులు లాఠీలు ఝుళిపించారు. రెండు, మూడు రోజుల పాటు న్యూఢిల్లీలో గాలి కూడా పూర్తిగా స్తంభించినట్లు కనపడింది. సీజేపీ నేతలు అభిజీత్ దీప్కే, సౌరవ్‌దాస్, అశుతోష్ రంకాలను విమానంలోనే అరెస్టు చేసి వేర్వేరు ప్రదేశాలకు తరలించారు. ఢిల్లీలోనే దాదాపు 10వేల మందిని అరెస్టు చేశారు. అనేకమంది ఆన్‌లైన్ వ్యాఖ్యాతలు, కార్యకర్తల్ని కస్టడీలోకి తీసుకున్నారు. అన్ని మెట్రో స్టేషన్లనూ మూసివేశారు. ఢిల్లీకి వచ్చే రైళ్లను రద్దు చేశారు. ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. అయినప్పటికీ కన్నాట్ పస్‌లోనూ, జంతర్ మంతర్ వద్దకు చొచ్చుకువచ్చిన యువతీ యువకులనూ నిర్బంధిం చారు. మీడియానూ వదలలేదు. బస్సుల నుంచి తప్పించుకు పోకుండా, వాటిలోనే ఇనుప చువ్వలతో లాకప్‌లను నిర్మించారు. దేశ రాజధానిలో యువతరంగం ఉవ్వెత్తున ఎగిస్తే ఏమి జరుగుతుందో అని ప్రభుత్వం భయపడినట్టు ఈ చర్యలతో స్పష్టమయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో కూడా సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ కింద బ్యానర్లు కట్టారు. సుప్రీంకోర్టు ముందున్న లాయర్ల చాంబర్లలోకి ప్రవేశించి న్యాయవాదులను కూడా అరెస్టు చేశారు. సుప్రీంకోర్టు నుంచి మండీహౌస్‌కు ఊరేగింపుగా వెళుతున్న న్యాయవాదులను అరెస్టు చేసి, యమునా కాంప్లెక్స్‌కు తరలించారు. సీనియర్ న్యాయవాది దినేశ్ ద్వివేది వారిలో ఒకరు. ఎన్నికల కమిషన్ తరఫున వాదిస్తున్న రాకేశ్ ద్వివేదీకి ఆయన స్వయానా సోదరుడు. 'అసలు సుప్రీంకోర్టులోనూ, సుప్రీంకోర్టు ముందు నిషేధాజ్ఞలు విధించేందుకు మీ అనుమతి తీసుకున్నారా?' అని సీనియర్ న్యాయవాది గోపాల్‌శంకర్ నారాయణ్ అడిగిన ప్రశ్నకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఎలాంటి సమాధానమూ ఇవ్వలేదు. తనకూ ఈ నిషేధాజ్ఞల గురించి తెలియదని ప్రభుత్వ ప్రధాన న్యాయవాది సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అన్నారు. న్యాయవాదుల అరెస్ట్‌ను సుప్రీంకోర్టు, హైకోర్టు బార్ అసోసియేషన్లూ, అడ్వకేట్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ ఖండించాయి. చివరకు భారత ప్రధాన న్యాయమూర్తి జోక్యంతో న్యాయవాదులను విడుదల చేశారు. జమ్మూ--కశ్మీర్‌లో ఇంటర్నెట్, టెలీకమ్యూనికేషన్ సదుపాయాలను నిలిపివేయడం రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని అనురాధా బాసిన్ కేసులో జస్టిస్ రమణ బెంచ్ 2020లో ఇచ్చిన తీర్పును పలువురు న్యాయవాదులు ఉటంకించడంతో ఢిల్లీలో నిషేధాజ్ఞలు ఎత్తివేయాలని కేంద్రానికి సీజేఐ సూర్యకాంత్ చెప్పాల్సి వచ్చింది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామాపై ప్రారంభించిన ఉద్యమం వేడి సుప్రీంకోర్టుకు తగిలినట్లే కనపడుతోంది. ఎందుకంటే ఈ విషయంలో సరైన సమయంలో జోక్యం చేసుకోలేని నిస్సహాయతే సుప్రీంకోర్టును ఆత్మరక్షణలో పడేలా చేసింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 12న ఇండియా కూటమి సుప్రీంకోర్టు వరకు నిరసన ఊరేగింపును నిర్వహించింది. ప్రభుత్వం దాదాపు ప్రేక్షక పాత్ర వహించింది. కాంగ్రెస్ చెబుతున్న ప్రకారం... నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ దాదాపు రెండున్నర లక్షల మంది నాలుగు గంటల పాటు న్యూఢిల్లీలో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

సైబర్ మోసాల కేసులపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ బృందంతో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ (IPS)

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

"ఇలాంటివి మాకు జరగవు" అని అనుకోవద్దు... సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండి! ప్రజల కష్టార్జితాన్ని కాపాడేందుకు, సైబర్ నేరగాళ్ల సరికొత్త ఎత్తుగడలను అడ్డుకుంటూ హైదరాబాద్ పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటోంది. పౌరులు పూర్తి అవగాహనతో వ్యవహరించినప్పుడే మనం సైబర్ నేరాలు లేని నగరాన్ని నిర్మించగలమని మేము పదే పదే చెబుతున్నాము. అయితే, కేవలం ఒక్క సోమవారం నాడే నగరంలో నమోదైన మూడు వేర్వేరు కేసుల్లో బాధితులు సైబర్ నేరగాళ్ల చేతిలో ఏకంగా రూ. 5.35 కోట్లు పోగొట్టుకోవడం మమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనల్లో నష్టపోయిన ఆ ముగ్గురు బాధితులతో నేను స్వయంగా మాటాడాను. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే... ఆ ముగ్గురూ ఉన్నత విద్యావంతులు మరియు సమాజం పై పూర్తి అవగాహన ఉన్నవారు. అయినప్పటికీ, "ఇలాంటి మోసాలు మాకు జరగవు" అనే అమాయకపు నమ్మకం మరియు అతి విశ్వాసం కారణంగా, వారు మొదటి లావాదేవీ నుండే అప్రమత్తంగా ఉండలేకపోయారు; ఫలితంగా భారీ మొత్తాన్ని కోల్పోయారు. బాధితులు ప్రదర్శించిన నిర్లక్ష్యం మరియు నేరగాళ్లు అల్లిన ప్రమాదకరమైన మాయాజాలం ఈ మూడు ఘటనల్లో స్పష్టంగా కనిపిస్తాయి. ఒక ఘటనలో, నగరంలోని ఒక ప్రముఖ వ్యాపార సంస్థకు చెందిన అకౌంటెంట్, తెలియని జిప్ ఫైల్ మరియు సీఈఓ ప్రొఫైల్ పిక్చర్‌తో వచ్చిన నకిలీ వాట్సాప్ సందేశాన్ని చూసి మోసపోయారు. దాన్ని సాధారణ లావాదేవీల ప్రక్రియలో భాగంగా వచ్చే ఓటీపీ (OTP) నిర్ధారణగా భావించి, ఏకంగా రూ. 2.70 కోట్లు బదిలీ చేశారు. ఎనిమిది రోజుల పాటు నిధులు బదిలీ అవుతున్నా, బ్యాంకు సందేశాలు వస్తున్నా యాజమాన్యం వాటిని గమనించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనం. మరొక ఘటనలో, 72 ఏళ్ల వృద్ధురాలిని సీబీఐ , ఈడీ మనీ లాండరింగ్ పేరుతో 'డిజిటల్ అరెస్ట్' చేస్తామని బెదిరించి భయభ్రాంతులకు గురిచేశారు. దీనివల్ల ఆమె తన బంగారాన్ని కూడా అమ్మేసి, రూ. 2.12 కోట్లు చెల్లించాల్సి వచ్చింది. ఇదే సమయంలో, విదేశాల్లో పనిచేస్తూ నగరానికి తిరిగి వచ్చిన ఒక ప్రముఖ వైద్యుడు, గత పదేళ్లుగా స్టాక్ మార్కెట్‌లో అనుభవం ఉన్నప్పటికీ, రోజుకు 5 నుండి 20 శాతం లాభాలు ఇస్తామంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ప్రకటనలను నమ్మి, ఒక నకిలీ ట్రేడింగ్ యాప్ ద్వారా రూ. 52.51 లక్షలు పోగొట్టుకున్నారు. గౌరవనీయులైన ముఖ్యమంత్రి, డీజీపీ మరియు పోలీస్ శాఖ తరపున, మేము సైబర్ నేరాల పట్ల నిరంతరం హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నాము. 'అలర్ట్ హైదరాబాద్ - సేఫ్ హైదరాబాద్' (శ్రీవత్ ఎఎనవత్ఝిఎఝన - ఝుటవ ఎఎనవత్ఝిఎఝన) కార్యక్రమంలో భాగంగా, మేము కేవలం ఒక సంవత్సరంలోనే దాదాపు 11,417 అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, సుమారు 5.06 లక్షల మందికి అవగాహన కల్పించాము. అయినప్పటికీ, ప్రజలు మా సూచనలను చాలా తేలికగా తీసుకుంటున్నారు. మన దేశ చట్టంలో 'డిజిటల్ అరెస్ట్' అనే విధానం ఎక్కడా లేదని, ఏ దర్యాప్తు సంస్థ కూడా ఆన్‌లైన్‌లో నగదును డిమాండ్ చేయదని మేము ఎన్నిసార్లు చెప్పినా, ప్రజలు ఇంకా భయానికి, ఆందోళనకు లోనవుతున్నారు. మరోవైపు, బ్యాంకుల నుండి భారీ మొత్తంలో డబ్బు డెబిట్



అవుతున్నప్పుడు కూడా ఖాతాదారులను అప్రమత్తం చేయడంలో బ్యాంక్ అధికారులు తగిన శ్రద్ధ చూపడం లేదు. 'ఇది నాకు జరగదు' అని నిర్లక్ష్యంగా ఉండకండి; 'ఇది నాకు కూడా జరగవచ్చు' అనే అవగాహనతో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండండి. తెలియని లింకులు లేదా ఫైళ్లను తెరవకండి మరియు అపరిమిత లాభాలు ఇస్తామని చెప్పే ప్రకటనలను గుడ్డిగా నమ్మకండి. తెలియని వ్యక్తుల నుండి బెదిరింపు కాల్స్ వచ్చినప్పుడు ఏ పరిస్థితుల్లోనూ భయపడకండి; కుటుంబ సభ్యులకు తెలియజేయండి మరియు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి లేదా 112 నంబర్‌కు డయల్ చేయండి. ముఖ్యంగా, పిల్లలు ఇంట్లోని వృద్ధుల ప్రవర్తనను నిరంతరం గమనిస్తూ వారికి నైతిక మద్దతును అందించాలి. దురదృష్టవశాత్తు ఎవరైనా మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా, కీలకమైన 'గోల్డెన్ అవర్' లోపే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయండి లేదా cybercrime.gov.inలో ఫిర్యాదు చేయండి. గుర్తుంచుకోండి... అప్రమత్తతే సైబర్ నేరాలకు సరైన పరిష్కారం!

ఆర్టీఐ చట్టం అమలులో సూర్యాపేటకు రాష్ట్రస్థాయి గుర్తింపు!

సూర్యాపేట, అక్టోబర్13(తెహెల్కా న్యూస్)

సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ జిల్లాగా సూర్యాపేటకు అవార్డు! కలెక్టర్ తేజస్ పవార్‌కు ఎస్పీ నరసింహ అభినందనలు! పారదర్శక పాలనలో సూర్యాపేట జిల్లా ముందడుగు.. రాష్ట్రస్థాయి అవార్డు సొంతం! గవర్నర్ చేతుల మీదుగా కలెక్టర్‌కు అవార్డు.. జిల్లా యంత్రాంగానికి గుర్తింపు! ఆర్టీఐ అమలులో సూర్యాపేట సత్తా.. ఉత్తమ జిల్లాగా రాష్ట్రస్థాయి పురస్కారం! ప్రజలకు మెరుగైన సేవలు.. పారదర్శక పాలనకు సూర్యాపేటకు ప్రశంసలు! కలెక్టర్ కార్యాలయంలో అభినందనలు.. తేజస్ పవార్ ను కలిసిన ఎస్పీ నరసింహ! సమాచార హక్కు చట్టం అమలులో సూర్యాపేటకు ప్రత్యేక గుర్తింపు! జిల్లా పాలనకు రాష్ట్రస్థాయి ప్రశంసలు.. సూర్యాపేటకు ఉత్తమ జిల్లా అవార్డు!



నాంపల్లి ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం



-కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులుకూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

-మండల ప్రాథమిక వైద్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

-విధులకు ని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ కి తెలియజేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

తెహెల్కా న్యూస్ నాంపల్లి అక్టోబర్14:

బుధవారం నాంపల్లి మండల కేంద్రంలో నాంపల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నాంపల్లి క్రికెట్ ప్రీమియం లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరై ఈ క్రీడలను ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్ మునుగోడు నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా మొట్టమొదటిసారి నాంపల్లి మండలంలో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన నాంపల్లి క్రికెట్ క్లబ్ ను అభినం దించాడు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని కులమతాలకు పార్టీలకు ఎలాంటి తావు లేకుండా కలిసికట్టుగా ఆడాలని గెలుపోట ములు సహజమని ఓడిపోయిన వాళ్లు నిరుత్సా పడకుండా గెలుపు దిశగా ముందు కెళ్లాలని ఆయన క్రీడాకారులకు మరింత ఉత్తేజాన్ని నింపారు. అనం తరం నాంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ సమస్యలను ఈరోజు విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిని ఈ వైద్య కేంద్రంలో పూర్తిస్థా యిలో ఉన్న 22 మంది సిబ్బందికి గాను ఒక నర్సు ఒక అటెండర్ విధులు నిర్వహిస్తున్నారు. విధులు నిర్వహి స్తున్న నర్సును హాస్పిటల్ సమస్యలను అడిగి తెలుసు కుని



విధులకు రాని వైద్యాధికారుల యొక్క హాజరు పట్టికను పరిశీలించి ఎలాంటి లీవ్ లెటర్ పెట్టకుండా విధులకు రాకుండా పక్క గ్రామానికి వైద్య సేవలకు వెళ్ళినామని అక్కడ వైద్య సేవలు నిర్వహిస్తున్న ఉన్నామని చెప్పుకుంటూ విధులకు హాజరు కాకుండా నెల రాగానే జీతం కోసం హాజరు రిజిస్టర్ లో సంతకాలు చేస్తూ హాస్పిటల్ కు వచ్చిన రోగులను పట్టించుకోకుండా వారికి అందాల్సిన మందులను పేషెంట్లు ఉండే వార్డులో వారు వాడే మరుగుదొడ్లను స్టోరేజ్ రూముగా ఏర్పాటు చేసుకొని పేషెంట్లకు అందాల్సిన మందులను ఈ మరుగు దొడ్లు పడేసి ఉన్నాయి. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లను పట్టించు కోకుండా ఇక్కడ డాక్టర్లు లేరు మర్రిగూడెం ఆస్పత్రికి వెళ్ళమని విధులు నిర్వహిస్తున్న వారితో చెప్పిస్తూ అనారోగ్య పరిస్థితులలో ఉన్న ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు లేక ఆర్.ఎం.పి డాక్టర్లు ఆశ్ర యించి నానా ఇబ్బందులు పడుతూ పెద్ద దావకనులకు వెళ్లి అప్పల బారిని పడుతున్నారని మును గోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూసు కుంట్ల ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. ఈ కార్యక్ర మంలో ఎన్ ఆర్ ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్డ ప్రముఖ న్యాయవాది నక్క రవీందర్, బిఆర్ఎస్ నాంపల్లి మం డల అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, సర్పం చులు నక్క చంద్రశేఖర్, జిల్లా శోభ సహదేవ్, కడారి శ్రీశైలం, సాగర్ల యాదయ్య, పల్లె వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సభావత్ సర్దార్, గౌరీ కిరణ్, నాంపల్లి మండల క్రికెట్ క్లబ్ అధ్యక్షులు పోగుల మల్లారెడ్డి,ఎన్ పి ఎల్ ప్రాన్చైజెస్ ఓనర్స్ వడ్లకొండ రమేష్, నేతల ఆంజనేయులు, పగిళ్ల వెంకటయ్య, అమరావది యాదయ్య, మునగాల శ్రీధర్ రెడ్డి, తాజ్ చికెన్ సెంట ర్ చైర్మన్ చోటే, ప్రవీణ్ క్రీడాకారులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ నగర్ కల్చర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గామాత అన్నప్రసాద వితరణ

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 14



బాలాజీ నగర్ కల్చర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత సన్నిధిలో భక్తులకు భారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి ప్రముఖ నాయకులు గొట్టుముక్కల భాస్కరరావు, మాజీ కార్పొరేటర్ బాబురావు , మూసాపేట్ మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్, అంజి రెడ్డి, బక్కి రెడ్డి, రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ , టీ న్యూస్ రంజిత్, శ్రీధర్, మారుతి, నరసింహ, చుక్క శ్రీనివాస్ రావు, చుక్క మాధవ, ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, యశోద హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ సారిక వెంకట్రావు ముఖ్య సారథ్యం వహించారు. ఈ మన సేవా యజ్ఞంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు గోపి గౌడ్, క్రాంతికుమార్ గౌడ్, కృష్ణ రాజ్ పుత్, నందు, అజయ్, గోవింద్, శాంతి కుమార్, నాగ రాజు, జి. సాయి, స్వరూప గౌడ్, లక్ష్మీ, రూకమ్మ, శశి రేఖ గౌడ్, ఝాన్సీ, స్వప్న గౌడ్, శారద గౌడ్, అలాగే సతీష్, శంకర్, పవన్ కుమార్, అంజి రెడ్డి తదితర ప్రతినిధులు పాల్గొని విచ్చేసిన భక్తులందరికీ స్వయంగా అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ, అమ్మ వారి కృపాకటాక్షాలతో కాలనీ సంక్షేమం మరియు భక్తుల సేవ కోసం నిరంతరం ఇటువంటి ఆధ్యాత్మిక, సామాజిక సేవా ఎం కార్యక్రమాలను ముందు తీసుకె ళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పట్టణంలో నెలకొల్పిన దుర్గా మాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి









తెహెల్కా న్యూస్ భువనగిరి13-10-2026

భువనగిరి పట్టణంలో శరన్నవ రాత్రుల సందర్భంగా నెలకొల్పిన దుర్గామాత మండపాలలో ఏర్పా టు చేసిన పూజా కార్యక్రమంలో యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి ఘనంగా పాల్గొన్నారు.పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ తంగాళ్లపల్లి శ్రీవాణి రవికు మార్ తో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి, పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాల ని ప్రార్థించారు. అనం తరం అక్కడ ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో స్థానిక యువతులు, మహిళల తో కలిసి కుంభం కీర్తి రెడ్డి,తంగ ళ్ళపల్లి శ్రీవాణిరవి కుమార్ బతు కమ్మ ఆడి ఉత్సాహం నింపారు. సంప్రదాయబద్ధంగా సాగిన ఈ వేడుకలు భక్తి శ్రద్ధలతో పాటు సాంస్కృతిక శోభను సంతరిం చుకున్నాయి.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకు లు మండ పాల భక్తులు సభ్య లు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

-డంపింగ్ యార్డ్ సమస్యకు, తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ తో కలిసి మన్సూరాబాద్ డివిజన్లో పర్యటించిన- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

ఎల్.బి.నగర్,అక్టోబర్ 14,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహాతో గచే కలిసి మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని డంపింగ్ యార్డ్ ప్రాంతంలో చుట్టుపక్కల దాదాపు కాలనీ వాసులచే పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఇట్టి డంపింగ్ యార్డ్ నుంచి ప్రతిరోజు దుర్గంధమైన వాసన వస్తుందని తెలిపారు.అట్టి వాసన రాకుండా చర్యలు తీసుకో వాలని వారు కోరారు.డంపింగ్ యార్డ్ నుంచి వెలువ డుతున్న రక్తం,కొవ్వు పదార్థాలు,మురుగునీటి వల్ల పరిసర కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షం పడినప్పుడు ఈ వ్యర్థాలు కలుషితమై తీవ్ర దుర్వాసన వెలువడుతోందని దీని కారణంగా 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు శ్వాస సంబంధిత సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని,దుర్వాసనను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.అలాగే ఇక్కడ ప్రతినిత్యం రాత్రిపూట వ్యర్థాలను రోడ్డు మీదనే పడేయడం జరుగుతుందని కమిషనర్ కి తెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఆరు కోట్ల రూపాయలతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు.ఇట్టి డంపింగ్ యార్డ్ నందు ఎక్కడెక్కడ నుంచో ట్యాంకర్లు వ్యర్థ రసాయనాలు తీసుకొచ్చి ఇక్కడ వదలడం జరుగుతుందని నా దృష్టికి తీసుకు వచ్చిన నేపద్యంలో అప్పటి అధికారులతో మాట్లాడి సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది గుర్తు చేశారు.అలాగే ఇక్కడ చెత్త వేసే లారీలను గుర్తించి పెద్ద ఎత్తున జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా గతంలో హైడ్రా, జీహెచ్ ఎంసీ, ఫారెస్ట్,హైలా వంటి సంబంధిత శాఖాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అక్కడ నిల్వ ఉన్న మురికినీటిని తరలించేందుకు వెంటనే ట్యాం కర్లను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే జంతు కళేబరాలు మరియు వ్యర్థ పదార్థాలు వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగిం దని తెలిపారు.ఆ ప్రాంతంలో ఎట్టి పరిస్థితు ల్లోనూ దుర్వాసన రాకుండా పర్యవేక్షణను బలోపేతం చేసి దీనికి అనుగుణంగా అధికారులచే మోటార్లు ఏర్పాటు చేసి నిల్వ ఉన్న మురికినీటిని తరలించడం జరిగింది అని తెలిపారు.అలాగే ఆటో నగర్ పారి శ్రామిక ప్రాంతంలోని కెమికల్,ఫర్టిలైజర్ గోడన్స్, మెకనికల్ షెడ్డులు అన్నీ తనిఖీ చేసి ఎవరైతే డ్రైనేజీ లైన్ల ద్వారా వ్యర్థ పదార్థాలు,రసాయనాలు పారబో స్తున్నారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.అలాగే అక్కడ ఒక వాచ్మెన్ కూడా గతంలో నియమించడం జరిగిందని తెలిపారు. అలాగే ఎస్టిపి ప్లాంట్స్ కూడా నిర్మించడం జరిగిందని గుర్తు



చేశారు.ఇప్పటివరకు దాదాపు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని గుర్తు చేశారు.కావున ఇట్టి డంపింగ్ యార్డ్ ప్రాంతంలో వ్యర్థాలు పోయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సుధీర్ రెడ్డి కమిషనర్ ని కోరారు.రాత్రిపూట డంపు చేసే వాహనాలను గుర్తించి అట్టి వాహనం సీజ్ లేదా భారీ జరిమానా విధిస్తే కొంతమేర సమస్య నివారిం చవచ్చని తెలిపారు.అనంతరం కమిషనర్ మాట్లాడు తూ సుధీర్ రెడ్డి సూచించిన విషయాలు పరిగణలోకి తీసుకొని తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రాత్రి పూట వచ్చే వాహనాలపై నిఘా పెట్టడం జరుగు తుందని అన్నారు. రాబోయే రోజుల్లో రోడ్డు పక్కల డంపింగ్ చేయకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విఠల్ రెడ్డి, టంగు టూరి నాగరాజు,జక్కిడి రఘువీర్ రెడ్డి,సంతోష్ గుప్తా, రవి,బాలరాజుతో పాటు డంపింగ్ యార్డ్ ప్రభావిత కాలనీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ నూతన కమిటీ

-డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధనావతి యాదగిరిగుట్ట బోర్డ్ మెంబర్ లక్ష్మీనారాయణ నాయక్



(జనగామ అక్టోబర్ 14 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సేవాదళ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్, డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు జాయ మల్లేష్ ఆధ్వర్యంలో ఈ నియామకాలు చేపట్టారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, మామిడాల యశస్విని, ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు జిల్లా వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, ట్రెజరర్, సెక్రటరీలు, జాయింట్ సెక్రట రీలు, సోషల్ మీడియా ఇన్‌చార్జిలతో పాటు మూడు అసెంబ్లీ నియో జకవర్గాలు, మండలాలు, బ్లాక్, టౌన్ అధ్యక్షులుగా మొత్తం 52 మందితో కూడిన నూతన కమిటీని నియమిస్తూ అక్టోబర్ 14న ఉత్తర్వులు జారీ చేశారు.పార్టీ సిద్ధాంతాలను, ప్రజా ప్రభుత్వ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి సేవాదళ్‌ను మరింత బలోపేతం చేయాలని నూతన నాయకులను కోరారు.

దేవీ నవరాత్రులలో ప్రత్యేక పూజలు

-అన్నదాన వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న -- పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ రాగిరి చంద్రమోహన్ గౌడ్.



నాగోల్,అక్టోబర్ 14,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నువ్వుల బండ గ్రామంలో శ్రీ మహంకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అన్నపూర్ణాదేవి అలంకరణతో కొలువుదీరిన అమ్మవారి మండపం వద్ద,నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నువ్వుల బండ వెల్ఫేర్ అసోసియేషన్, గ్రామ గౌరవ అధ్యక్షుడు మరియు, నాగోల్ పోచమ్మ దేవాలయం, కమిటీ డైరెక్టర్ రాగిరి చంద్రమోహన్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ; ఆ కనకదుర్గాదేవి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురా రోగ్యాలు, సుఖసం తోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం ఎంతో సంతోష కరమైన విషయ మని పేర్కొన్నారు. అంతేగాక అతి త్వరలో నువ్వుల బండ మహంకాళి అమ్మవారి ఆలయా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహి స్తామని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మహంకాళి అసోసియేషన్ యూత్ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న చింతల అరుణ సురేందర్ యాదవ్



ఎల్.బి.నగర్,అక్టోబర్ 14,తెహెల్కా న్యూస్ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధిలోని నువ్వుల బండ, వాశీబే కాలనీ మరియు జైపూర్ కాలనీలలో నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా దుర్గాదేవిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ప్రత్యేక పూజా కార్య క్రమాల్లో పాల్గొని, అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసం తోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు సేవలంది ంచారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసు లు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణం పూర్తి చేసి సేవలు అందుబా టులోకి తేవాలి

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

తెహెల్కా న్యూస్ భువనగిరి 13-10-2026

పట్టణంలోని నీటిపారుదల శాఖ కార్యాలయ ఆవరణలో నిర్మించ తలపెట్టిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్,కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు సేవలు అందుబాటులో కి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబం ధిత అధికారులకు సూచించారు. రెడ్‌క్రాస్ సొసైటీ భవన నిర్మాణా నికి కేటాయించిన స్థలాన్ని,నిర్మా ణంలో ఉన్న సర్కిల్ కార్యాల యాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ సద్ది వెంకట్‌రెడ్డి,స భ్యులు,సంబంధిత శాఖల అధికా రులతో కలిసి బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలా న్ని పరిశీలించి,నిర్మాణానికి సం బంధించి చేపట్టాల్సిన తదుపరి చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. బ్లడ్ బ్యాంక్ భవనానికి అవసరమైననీటి సౌకర్యం కల్పిం చాలని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ కోర గా,త్వరలో మల్లన్నసాగర్ నుం చి మున్సిపాలిటీకి నీటి సరఫరా ప్రారంభం కానున్న నేపథ్యంలో బ్లడ్ బ్యాంక్‌కు కూడా నీటి సౌక ర్యం కల్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణ నమూనాను పరిశీలించి, నిర్మాణానికి కేటాయించిన స్థలా న్ని కలియతిరిగి చూశారు. అలాగే,ఇరిగేషన్ శాఖ డివిజన్ నం.11 పరిధిలో నిర్మాణంలో ఉన్న సర్కిల్ కార్యాలయ పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా



ప్రమా ణాలను తప్పనిసరిగా పాటిస్తూ, నిర్ణీత గడువు లోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికా రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసై టీ జిల్లా చైర్మన్ సద్ది వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి,జిల్లా డైరెక్టర్లుజ


బంగారం ధరలు


manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890

MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store

GOLD & SILVER RATES

24 kt	₹	1,48,260	10gms
22 kt	₹	1,35,900	10gms
SILVER	₹	2,21,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

మదర్ డెయిరీ పాల ఉత్పత్తి దారులకు బోనస్ పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మె ల్యే బీర్ల అయిలయ్య

తెహెల్కా న్యూస్ భువనగిరి14-10-2026

మండలంలోని గోలనుకొండ,శా రాజీపేట, మందన పల్లి గ్రామాల్లో మదర్ డెయిరీ పాల ఉత్పత్తిదా రులకుబోనస్ పంపిణీ నిర్వహించారు.ఈ కార్య క్రమాల్లో తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,మద ర్ డెయిరీ చైర్మన్ మధుసూధన్ రెడ్డి,మదర్ డెయిరీ డైరెక్టర్లు పాల్గొ న్నారు. ఈసందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లా డుతూ. గత కాంగ్రెస్ ప్ర భుత్వంలో ఉన్నపుడు బోనస్ ఇచ్చారని మధ్యలో బిఆరెస్ ప్రభుత్వం రైతులను మోసం చే సిందని.మళ్ళీ ప్రజాపాలన కాంగ్రె స్ ప్రభుత్వ వచ్చాక ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి, మంత్రుల, ఎంపీ సహకారంతో ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేయడం జరి గిందన్నారు. త ద్వారా పాడి రైతుల కృషికి గుర్తింపు లభిస్తుందని,గ్రామీణ ఆర్థికవ్యవస్థలో పాడి పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొ న్నారు.వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అనుబంధ వృత్తిగా కొన సాగిస్తున్న రైతుల కు పాల ఉత్పత్తి ద్వారా స్థిరమై న ఆదాయ లభించే అవకాశం ఉంటుందనితెలిపారు. పాడి రైతులు నాణ్యమైన పాల ను ఉత్పత్తి చేస్తూ సహకార రంగం అభివృద్ధి కి తోడ్పడాల ని,పశుపోషణలో ఆధు నిక పద్ధ తుల నుపాటిస్తూ పాల ఉత్పత్తి ని పెంచు కోవాలని సూచించారు. పాల ఉత్పత్తిదారులకు ప్రో త్సాహం అందించడం ద్వారా పాడి పరిశ్రమ మరింత అభివృద్ధి చెం దు తుందని పేర్కొన్నారు. మదర్ డెయిరీ ద్వారా పాల సేక రణ,పాల ఉత్పత్తి దారులకు ప్రో త్సాహకాలు,పాడి రైతుల సంక్షే మానికి సంబం ధించిన కార్యక్ర మాలు గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదపడ తాయని తెలిపారు.



పాడిరైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత సంస్థల దృష్టికి తీసు కెళ్లి పరిష్కారానికి కృషిచేయాల్సి న అవసరంఉందనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు,మదర్ డెయిరీ ప్రతి నిధు లు,పాలఉత్పత్తిదారులు, గ్రామ స్థులు తదితరులు పాల్గొ న్నారు.

పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఎంతో దోహదం

-గుడి గుడికి జమ్మిచెట్టు.. ఊరు ఊరికి జమ్మిచెట్టు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట్: అక్టోబర్ 14తెహెల్కా న్యూస్;

మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా హరితసేన ఆధ్వర్యంలో అంబర్‌పేట్ నియోజకవర్గం లో కొనసాగుతున్న 'గుడి గుడికి జమ్మిచెట్టు.. ఊరు ఊరికి జమ్మిచెట్టు' కార్యక్రమం నిరంతరంగా ముం దుకు సాగుతోంది. ఇందులో భాగంగా బుధవారం గోల్నాక డివిజన్ అధ్యక్షుడు ఏ. సురేష్ గౌడ్ ఆధ్వర్య ంలో అంబర్‌పేట్ నియోజకవర్గంలోని తిరుమల నగర్‌లో డీసీపీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎల్లమ్మ దేవాలయం వద్ద జమ్మి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ జమ్మి మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం పచ్చదనం పెంపొందించడంతో పాటు ప్రజల్లో పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు ఎంతగానో దోహదప డుతోందని ఎమ్మెల్యే కొనియాడారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. గోల్నాక డివిజన్ అధ్యక్షుడు ఏ. సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణతోనే భావిత రాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించ గలమని అన్నారు. జోగినపల్లి సంతోష్ కుమార్ స్ఫూర్తితో హరితసేన ఆధ్వర్యంలో చేపట్టిన 'గుడి గుడికి జమ్మిచెట్టు.. ఊరు ఊరికి జమ్మిచెట్టు' కార్యక్ర మాన్ని అంబర్‌పేట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాం తాలకు విస్తరించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. దేవాలయాల వద్ద జమ్మి మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు మన సం స్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియ జేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భాగస్వాములై మొక్కల సంరక్షణకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ నియోజక వర్గంలోని వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్య క్షులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు. అంబ



ర్‌పేట్ నియోజకవర్గ అధ్యక్షుడు నిరంజన్ పూలే, నల్లకుంట అధ్యక్షురాలు పాటూరి స్వప్న మురళీధర్, బాగ్ అంబర్‌పేట్ డివిజన్ అధ్యక్షురాలు బండారి పద్మజా ముదిరాజ్, కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు జంగాల అనిల్ కుమార్ యాదవ్, హరితసేన ముఖ్య నాయకులు నిమ్మల యాదగిరి, నల్గొండ నరేందర్, భూపతి కుమార్, సాయిరాం గౌడ్, రేవతి తదితరు లతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొ న్నారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులోనూ నిరంతరంగా కొనసా గిస్తూ అంబర్‌పేట్ నియోజకవర్గాన్ని మరింత పచ్చద నంతో నింపేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలి

-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 14 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ షాపూర్‌నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో వారి ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంతో పాటు ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుప ్చిచ్చారు. నవంబర్ 6 ఓటరు నమోదు చివరి తేదీ కావడంతో నియోజకవర్గంలోని 24 డివిజన్లలో అర్హులైన పట్టభద్రులంతా తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.అనంతరం సామ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఒక యువ కుడినైనా తనకు అభ్యర్థిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో సుమారు 30 వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నట్టు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన విజయానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్-



-మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు , యువజన కాంగ్రెస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, మహిళలు, పట్టభద్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా బతుకమ్మ పాట ఆవిష్కరణ

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 14ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా బతుకమ్మ పాట ఆవిష్కరణతెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా బుధవారం టీఆర్ఎస్ కార్యాలయంలో బతుకమ్మ పాటను ఆవిష్కరించారు.ఎర్ర సంపత్,బుల్లెట్ బండి లక్ష్మణ్,చిట్టినేని వేణు రావు సంయుక్తంగా నిర్మించిన ఈ పాటను కవిత విడుదల చేశారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకునే బతుకమ్మ పండుగను అందమైన పాట రూపం లో రూపొందించిన బృంద సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాండ్ర శ్రీనివాసరావు,బంక రాజ్ కుమార్ యాదవ్,లడ్డు శీను,హీరోయిన్ సిరి యాదవ్,గాయకులు నల్గొండ గద్దర్,ఉష, సంగీత దర్శకుడు కళ్యాణ్,కట్ట సతీష్,అంజి వాయుపుత్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన కార్యదర్శిగా ఎల్లేశ్వరావు

కోదాడ , అక్టోబర్13(తెహెల్కా న్యూస్)

తెలంగాణ రక్షణ సేన పార్టీ (TRS)కోదాడ నియోజకవర్గ ప్రధాన కార్యద ర్శిగా నడిగూడెం మండ లం రామాపురం కు చెందిన ఏనుగుల యల్లేశ్వ రరావు నియ మించిన పార్టీ నేత కల్వకుంట్ల కవితమ్మ నాఎ న్నికకు సహక రించిన నియోజ కవర్గ ఇన్చార్జ్ భూక్య సంజీవ్ రావు నాయక్, కోదాడ మండల అధ్యక్షులు ఉపేందర్, పాములశివ, తోట శ్రీనివాసరావు, గొట్టేము క్కుల శ్రీనివాసరావు మహిళా నాయకు రాలు శైలజ, మమత, తదితరులు అభినందనలు తెలిపారు

మండలపగిడిపల్లి వార్డ్ ఆఫీసు లోజిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వ ర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్య శివిర్ మెడికల్ క్యాంపు

తెహెల్కా న్యూస్ భువనగిరి13-10-2026



భువనగిరి మండల పగిడిపల్లి వార్డ్ ఆఫీసులో జిల్లా వైద్య ఆరో గ్యశాఖ, ఎయిమ్స్ వైద్య బృందం ఆధ్వర్య ంలో టీబి ముక్తు భారత్ కింద ఆయుష్మా న్ ఆరోగ్య శివిర్ మెడికల్ క్యాంపు నిర్వహించారు ఈ క్యాంపుకు ముఖ్య అతిథిగా భువనగిరి పట్టణం12 వార్డు కౌ న్సిలర్ తోటకూరి విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్ ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో రోగులకు బీపీ షుగర్ పరీక్షలు మరియు ఎక్రే పరీక్షలు ఉచితంగా మందు ల పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో వైద్యాధికారి డాక్టర్ యామిని శృతి,పర్యవేక్షక సిబ్బంది పుష్ప,ప్రపోల్లాదేవి,సురే ష్ కుమార్, వెంకట రెడ్డి, శాంతి, నబేష్, ఉమేష్, ఆశా కార్యకర్తలు అరుణ, కల్పన, విజయ, గ్రామ పెద్దలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు,సిబ్బంది అందుబాటు లోఉండి ఆస్పత్రికి వచ్చే పేషెంట్ల కు మెరుగైన వైద్య చికిత్సలు అందాలి

-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

తెహెల్కా న్యూస్ భువనగిరి13-10-2026



బుధవారం భువనగిరి మండలం లోని బొల్లేపల్లి పీహెచ్‌సీని ఆకస్మి కంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలు,రోగు ల నమోదు,మందుల లభ్యత, వైద్య పరీక్షలు,సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నా రు.ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు మెరుగ్గా అం దేలా చూడా లని,ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుం డా అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశిం చారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో అదనపు కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో హైలో రైడ్ యాప్ ప్రారంభం



హైదరాబాద్, అక్టోబర్ 14తెహెల్కా న్యూస్:

తెలంగాణకు చెందిన ఎస్‌కె రైడో ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన 'హైలో' రైడ్ హైలింగ్ యాప్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. బంజారాహిల్స్ మెర్క్యూర్ హోటల్‌లో జరిగిన కార్యక్రమానికి ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజులా రెడ్డి పాల్గొన్నారు.ఒకే యాప్‌లో బైక్, ఆటో, కార్ రైడ్‌లను బుక్ చేసుకునే సౌకర్యం, పారదర్శక ధరలు, సర్జ్ ప్రైసింగ్ లేకుండా సేవలందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. 24 గంటల SOS, లైవ్ లొకేషన్ షేరింగ్, సైలెంట్ అలర్ట్‌లతో భద్రతకు ప్రాధాన్యత ఇచ్చారు. డ్రైవర్లకు జీరో కమిషన్, ప్రతి రైడ్ అనంతరం చెల్లింపులు, మెరుగైన ఆదాయం కల్పిస్తామని డైరెక్టర్ కట్కం శ్రీకాంత్ తెలిపారు.

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, వీరారెడ్డి నరేందర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 14 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ జీడిమెట్ల 132వ డివిజన్ (286) పరిధిలోని సుచిత్ర, వెన్నెలగడ్డ చెరువు వద్ద దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక నాయకులు గోలి రమేష్ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉద్యమకారులు సంపత్ మాధవరెడ్డి , వీరారెడ్డి నరేందర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

-ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు కలగాలి

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దుర్గామాత అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు, సంతోషాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

దూలపల్లిలో గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 14 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ దూలపల్లిలోని రామాలయం సమీపంలో దొడ్ల రాములమ్మ దొడ్ల శ్రీనివాస్ నూతనంగా నిర్మించుకున్న గృహంలో నిర్వహించిన గృహప్రవేశ వేడుకకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి, నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియ జేశారు వారి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శివ కుమార్ గౌడ్, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, డప్పు నరేందర్, నాగరాజ్ యాదవ్, సాయి యాదవ్, రాజేష్ గౌడ్, చందర్ నాయక్, రాము యాదవ్, అలీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

NHM వైద్యులు, ANMల సమ్మె - తెలంగాణ వ్యాప్తంగా 17 వేల మంది సేవల బహిష్కరణ



హైదరాబాద్, అక్టోబర్ 13తెహెల్కా న్యూస్:

తెలంగాణ వ్యాప్తంగా ఎన్ .హెచ్ .ఎం. వైద్యులు, ఏ ఎన్ ఎం ల సమ్మె కొనసాగుతోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట 17 వేల మంది సిబ్బంది ధర్నా చేపట్టారు. వీరిలో 70 శాతం మహిళా సిబ్బంది ఉన్నారు.మెటర్నిటీ లీవ్ లేకపోవడం (లాస్ ఆఫ్ పే) హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ లేకపోవడం, డాక్టర్ డ్యూటీతో పాటు క్లరికల్, కంప్యూటర్ ఆపరేటర్ పనులు చేయాల్సి రావడం వంటి సమస్యలను వారు లేవనెత్తారు. అన్ని జిల్లా కలెక్టర్లు, హెల్త్ ఆఫీసర్లకు నోటీసులు ఇచ్చినా స్పందన లేదని ఆరోపించారు.అక్టోబర్ 13 నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానాల్లో సేవలను బహిష్కరించారు. ఇందిరా పార్క్ వద్ద జరిగిన ధర్నాకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కొప్పుల రాజశేఖర్ మద్దతు తెలిపారు. రెగ్యులరైజ్ చేసే వరకు ధర్నా కొనసాగిస్తామని ఎన్. హెచ్.ఎం. ఉద్యోగులు స్పష్టం చేశారు.

అంబర్‌పేట్‌లో ఘనంగా శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ నాగదేవత ఆలయ శరన్నవరాత్రి ఉత్సవాలు

-భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు.. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన

అంబర్‌పేట్, అక్టోబర్ 14తెహెల్కా న్యూస్:

అంబర్‌పేట్‌లోని తిరుమల నగర్‌లో వెలసిన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ నాగదేవత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా కొనసాగాయి. అమ్మవారికి అభిషేకాలు, హోమాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కుటుంబ సభ్యులకు పాల్గొని పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.నవరాత్రి ఉత్సవాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అమ్మవారి నామస్మరణతో ఆలయం



మార్మోగగా, భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.ఈ సందర్భంగా అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఆలయ నిర్వాహకులు కలగకుండా జైహింద్ అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు జైహింద్ మాట్లాడుతూ



శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు, ప్రజల మధ్య ఐక్యత, భక్తిభావం, సేవా స్ఫూర్తిని చాటుతున్నాయని పేర్కొన్నారు. ఆలయంలో ఉత్సవాలు భక్తుల సందడితో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో రజిత, మాలతి, శోభ ,సుజాత, లలిత ,మాధవి ,సుగుణ, భాగ్యమ్మ, రేణుక ,పవిత్ర,, రామ్ చందర్, సత్యనారాయణ ,నరోత్తం రెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని ఆస్పత్రుల్లో ట్రీట్మెంట్ ధరలను ఇక పై డిస్ ప్లే చేయాలి: కేంద్రం

తెహెల్కా న్యూస్ అక్టోబర్ 14



అన్ని ఆస్పత్రుల్లో అందించే చికిత్సల ధరలను ప్రదర్శించేలా ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సూచించింది. ఈ మేరకు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు లేఖలు రాసింది. ప్రతి చికిత్సకు సంబంధించిన రేట్లను ఇంగ్లిష్ తో పాటు స్థానిక భాషలోనూ ప్రదర్శించాలని పేర్కొంది. ఈ నిబంధన అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని స్పష్టం చేసింది. ఆస్పత్రి బిల్లుల విషయంలో తలెత్తే వివాదాలు, ఫిర్యాదులను తగ్గించడమే ఈ నిర్ణయం ఉద్దేశమని కేంద్రం తెలిపింది.

మండ్రు సూర్యనారాయణ పార్థివదేహానికి తుళ్లూరి బ్రహ్మన్న నివాళులు



తెహెల్కా న్యూస్ అక్టోబర్ 14 అశ్వాపురం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అశ్వపురం మండలం నెల్లిపాక బంజర గ్రామానికి చెందిన మండ్రు సూర్య నారాయణ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మన్న ఆయన నివాసానికి చేరుకుని, పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సాను భూతిని తెలియ జేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మండ్రు రామకృష్ణ, ముత్తినేని శ్రీనివాస్, బిక్కసాని సత్యనారాయణ, అక్కినేని శ్రీనివాస్, పర్వత నరేష్, అశోక్, పినికేసి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పిం చారు.

కిట్స్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

కోదాడ ,అక్టోబర్ 13(తెహెల్కా న్యూస్)

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ బతుకమ్మ ఉత్సవాలలో అమ్మ వారు రూపాలైనటువంటి తొమ్మిది అవతా రాలను విద్యార్థినులు ధరించి ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవడం జరిగింది. విద్యార్థినులు స్వయంగా బతుకమ్మ లను పేర్చడం, తెలంగాణ సంస్కృతి కి నిదర్శనం అని,ఈ బతుకమ్మ సంబు రాలలో పాల్గొన్న విద్యార్థినులను కళాశాల వైస్ చైర్మన్ నీలా అరుణదేవి అభినందించడం జరిగింది. మున్సి పల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ పాల్గొని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ నిదర్శనమని అన్నారు.మున్సిపల్ కమీషనర్ రమాదేవి మాట్లా డుతూ, బతుకమ్మ పండుగ మనకు ప్రకృతిని ప్రేమిం చడం, సంప్రదాయాలను గౌరవించడం, ఐకమ త్యంతో జీవించడం వంటి విలువలను నేర్పుతుందని అన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ దేవర పల్లి మల్లేశ్వరి మాట్లాడుతూ, బతుకమ్మ పండగ -- తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయ వేడుక బతుకమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, వారి మాతృమూర్తి నీలా పాండు రమ్మ,ప్రిన్సిపాల్ గాంధీ, మహిళా అధ్యాపకులు స్రవంతి,రాజశ్రీ, సరిత, జ్యోతి, నాగలక్ష్మి, ఉమారాణి,



అనిత అరుణ, మౌనిక, చైతన్య కమలాకుమారి, నైనీత, ఊర్మిళ, నాయిని లక్ష్మి , విద్యార్థి నులు పాల్గొన్నారు. బతుకమ్మ ఆట -పాట లతో కళాశాల ప్రాంగణం మర్మోగినది.

జల్‌పల్లిలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

-దుర్గమ్మను దర్శించుకున్న బీజేపీ నాయకుడు పేరమోని నరేష్ యాదవ్

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 14ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

జల్‌పల్లి:మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్‌పల్లి గ్రామం వీకర్ సెక్షన్ కాలనీలో జై దుర్గా భవాని యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో బీజేపీ నాయకుడు పేరమోని నరేష్ యాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్స వాల్లో భాగంగా మూడో రోజు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో



భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నరేష్ యాదవ్ మాట్లాడుతూ,దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో పహాడీ షరీఫ్ సీఐ లక్ష్మీనా రాయణ రెడ్డి,ప్రవీణ్ ముదిరాజ్,శివ గౌడ్, కమిటీ సభ్యులు వై.విశ్వనాథ్,యంజాల కుమార్, జామ రాజు,యంజాల శివకుమార్, శ్రీనాథ్, దేవేం దర్‌తో పాటు మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, అక్టోబర్ 14తెహెల్కా న్యూస్:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. డీజీపీ కార్యాలయంలో బుధవారం బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ బతుకమ్మ ప్రకృతిని ఆరాధించే పండుగ అని, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని అన్నారు. చిన్నతనంలో అమ్మమ్మ ఇంట్లో బతుకమ్మ ఆడిన రోజులను గుర్తు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా దసరా పండుగను వివిధ సంప్రదాయాల్లో జరుపుకుంటారని, గుజరాత్‌లో దాండియా ప్రత్యేకమైతే తెలంగాణలో గౌరమ్మను పూజిస్తూ బతుకమ్మ జరుపుకోవడం ప్రత్యేకత అని అన్నారు. ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో డీజీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, డీజీ (ఆర్గనైజేషన్) స్వాతి లక్రా, ఏడీజీ అకున్ సబర్వాల్, మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, ఐజీ రోడ్ సేఫ్టీ రమేష్ నాయుడు, సీఐవోలు, ఏఓలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బిజినెస్

ఫ్లేవర్డ్ మిల్క్ మార్కెట్‌లోకి రిలయన్స్

'జాయ్‌ల్యాండ్' బ్రాండ్ విడుదల



దేశంలోని ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్, తన కన్స్యూమర్ ఉత్పత్తుల వ్యాపారాన్ని వేగంగా విస్తరిస్తోంది. కూల్ డ్రింక్స్ రంగంలో 'కాంపా'తో సంచలనం సృష్టించిన రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ (RCPL), తాజాగా రెడీ-టు-డ్రింక్ (RTD) డెయిరీ పానీయాల విభాగంలోకి అడుగుపెట్టింది. 'జాయ్‌ల్యాండ్' పేరుతో ఫ్లేవర్డ్ మిల్క్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. తొలి విడతగా తమిళనాడులో ఈ ఉత్పత్తిని ప్రవేశపెట్టింది. 'అందుబాటు ధరలో అంతర్జాతీయ నాణ్యత' అనే నినాదంతో రిలయన్స్ ఈ కొత్త ఉత్పత్తిని తీసుకొచ్చింది. జాయ్‌ల్యాండ్ ఫ్లేవర్డ్ మిల్క్ బాటిల్ ధరను రూ. 20గా నిర్ణయించింది. ప్రస్తుతం ఈ పానీయం స్ట్రాబెర్రీ, వెనిల్లా ఫ్లేవర్లలో అందు బాటులో ఉంది. త్వరలోనే మరిన్ని ఫ్లేవర్లను పరిచయం చేయనున్నట్లు కంపెనీ సూచనప్రాయంగా తెలిపింది. కూల్ డ్రింక్స్ విభాగంలో 'కాంపా' బ్రాండ్‌ను కేవలం రూ. 10కే అందించి మార్కెట్లో రిలయన్స్ తీవ్రమైన పోటీని సృష్టించిన విషయం తెలిసిందే. ఫ్లేవర్డ్ మిల్క్ విషయంలో మాత్రం భిన్నమైన వ్యూహాన్ని అనుసరించింది. ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న అముల్ కూల్, ఐటీసీ సన్‌ఫీస్ట్ స్మూద్, మదర్ డెయిరీ, నందిని, కేవిన్స్ వంటి దిగ్గజ బ్రాండ్ల ధరలకు సమానంగా జాయ్‌ల్యాండ్ ధరను నిర్ణయించింది. దీంతో ఈ విభాగంలో పోటీ మరింత పెరగనుంది.

ఐడీబీఐ బ్యాంకులో వాటాల విక్రయం.. కేంద్రం షేర్ కెనడా కంపెనీ చేతికి!



ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. బ్యాంకులో 60.72 శాతం వాటాను రూ.52,878 కోట్లకు కెనడాకు చెందిన ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ అనుబంధ సంస్థ '10955230 కెనడా ఇంక్'కు విక్రయించేందుకు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలిపింది. ఈ ఒప్పందం పూర్తయితే ఎయిరిండియా విక్రయం తర్వాత దేశంలోనే అతిపెద్ద వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణగా నిలవనుంది.ఐడీబీఐ బ్యాంకులో కేంద్ర ప్రభుత్వానికి ఉన్న 30.48 శాతం వాటా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ)కి ఉన్న 30.24 శాతం వాటా కలిపి మొత్తం 60.72 శాతాన్ని ఫెయిర్‌ఫాక్స్ కొనుగోలు చేయనుంది. ఒక్కో షేరుకు రూ.81 చొప్పున ఈ బిడ్ దక్కించుకుంది. మొత్తం కొనుగోలు విలువ రూ.52,877.07 కోట్లుగా ప్రభుత్వం అధికారిక ప్రకటనలో వెల్లడిం చింది.ఈ ఒప్పందం పూర్తయితే భారత ఆర్థిక రంగంలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ)గా నిలుస్తుందని కేంద్రం పేర్కొంది.యాజమాన్య నియంత్రణ ఫెయిర్‌ఫాక్స్ చేతికి ఐడీబీఐ బ్యాంకులో యాజమాన్య నియం త్రణను ప్రైవేటు సంస్థకు బదిలీ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ దీర్ఘకాలిక ప్రణాళిక ఈ నిర్ణయంతో ముందుకు సాగనుంది. అయితే, ఈ లావాదేవీ పూర్తవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) అనుమతి కీలకం కానుంది. బ్యాంకును సొంతం చేసుకుని నిర్వహించేందుకు ఫెయిర్‌ఫాక్స్ అర్హతలను ఆర్‌బీఐ పరిశీలించనుంది. ఇందులో భాగంగా సంస్థపై 'ఫిట్ అండ్ ప్రాపర్' అంచనా వేయనుంది.

టయోటా గ్లాంజా ఫేస్‌లిఫ్ట్ వచ్చేసింది.. రూ.6.99 లక్షలకే కొత్త కారు!



ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా కిర్లోస్కర్ మోటార్ భారత మార్కెట్లో కొత్త గ్లాంజా ఫేస్‌లిఫ్ట్‌ను విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూమ్ ధరలు రూ.6.99 లక్షల నుంచి రూ.10.49 లక్షల వరకు ఉన్నాయి. కొత్త ఇంజిన్‌తో పాటు లెవల్-2 ఏడీఏఎస్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వైర్‌లెస్ ఛార్జింగ్ వంటి ఫీచర్లను ఇందులో అందించింది. ఈ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ E, S, G, V, V (O) అనే ఐదు వేరియంట్లలో లభిస్తుంది.కొత్త ఇంజిన్.. పెట్రోల్, సీఎన్‌జీ ఆప్షన్లు కొత్త గ్లాంజాలో ప్రధాన మార్పు ఇంజిన్ విషయంలోనే జరిగింది. గతంలో ఉన్న నాలుగు సిలిండర్ల ఇంజిన్ స్థానంలో మారుతీ సుజుకీ 12జు 1.2 లీటర్ మూడు సిలిండర్ల పెట్రోల్ ఇంజిన్‌ను తీసుకొచ్చారు. ఇది పెట్రోల్, సీఎన్‌జీ రెండు రకాల ఇంధనాలతో పనిచేస్తుంది. పెట్రోల్ వెర్షన్ 83 బీహెచ్‌పీ పవర్, 112 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. సీఎన్‌జీ మోడ్‌లో 70 బీహెచ్‌పీ పవర్, 102 ఎన్‌ఎం టార్క్ అందిస్తుంది. రెండు వెర్షన్లలోనూ 5 స్పీడ్ మాన్యువల్, 5 స్పీడ్ ఏఎంటీ గేర్‌బాక్స్ ఆప్షన్లు ఉన్నాయి. సీఎన్‌జీ వెర్షన్‌లోనూ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికను అందించడం ప్రత్యేకత. కొత్త ఇంజిన్ గత మోడల్‌తో పోలిస్తే 7 బీహెచ్‌పీ పవర్, 1 ఎన్‌ఎం టార్క్ తక్కువగా ఉత్పత్తి చేస్తుంది. అయితే మైలేజీ మెరుగుపడుతుందని టయోటా చెబుతోంది. ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ఐడిల్ స్టార్ట్/స్టాప్ ఫీచర్‌నూ ఇచ్చింది. డిజైన్‌లో స్వల్ప మార్పులు గ్లాంజా కొత్త మోడల్‌లో ముందు భాగంలో పెద్ద గ్రిల్, శాటిన్ ఫినిష్ డిజైన్ అంశాలు కనిపిస్తాయి. ఎల్ఈడీ ఫాగ్ ల్యాంపుల డిజైన్‌ను మార్చారు. టయోటా లోగోను బానెట్ కింద ఉన్న భాగానికి మార్చారు. ఏడీఏఎస్ కోసం రాడార్ మాడ్యూల్‌ను ఏర్పాటు చేశారు. షార్క్ ఫిన్ యాంటెన్నాను కూడా జోడించారు. డిజిటల్ టీల్ గ్రీన్, బ్లూయిష్ బ్లాక్ అనే రెండు కొత్త రంగుల్లోనూ ఈ కారు లభిస్తుంది. సైడ్, వెనుక భాగాల్లో పెద్దగా మార్పుల్లేవు. 16 అంగుళాల అల్లాయ్ వీల్స్, క్రోమ్ డోర్ హ్యాండిల్స్, ఎల్ఈడీ టెయిల్ ల్యాంపులు కొనసాగుతున్నాయి. కొత్త ఫీచర్లు.. భద్రతకు ప్రాధాన్యం కారులో ముందు సీట్లకు వెంటిలేషన్ సదుపాయం కల్పించారు. ప్రత్యేక కూలింగ్ వెంట్‌తో కూడిన వైర్‌లెస్ ఫోన్ ఛార్జర్‌ను ఇచ్చారు. నాలుగు స్పీకర్లు, రెండు ట్వీటర్లతో క్లారియన్ ఆడియో సిస్టమ్‌ను జోడించారు. లెవల్-2 ఏడీఏఎస్‌తో పాటు టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ (టీపీఎంఎస్) కొత్తగా వచ్చాయి. ఇప్పటికే ఉన్న 9 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, హెడ్-అప్ డిస్‌ప్లే, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, వెనుక ఏసీ వెంట్లు కొనసాగుతున్నాయి. భద్రత కోసం ఆరు ఎయిర్‌బ్యాగులు, 360 డిగ్రీల కెమెరా, హిల్-హోల్డ్ కంట్రోల్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ యాంకర్లను అందించారు. మొత్తంగా డిజైన్‌లో భారీ మార్పుల కంటే మైలేజీ, సౌకర్యాలు, భద్రతా ఫీచర్లపై టయోటా దృష్టి పెట్టింది.

స్పోర్ట్స్

"వైభవ్ సూర్యవంశీ ఆత్మవిశ్వాసం దెబ్బతీశారు".. టీమ్ మేనేజ్‌మెంట్‌పై ప్రపంచకప్ విజేత ఫైర్!



భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి వరుస అవకాశాలు ఇవ్వకుండా టీమ్ మేనేజ్‌మెంట్ అతడి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసిందని 1983 ప్రపంచకప్ విజేత కృష్ణమాచారి శ్రీకాంత్ విమర్శించాడు. ఆట గాళ్లను పదే పదే మార్చడం సరికాదని అభిప్రా యపడ్డాడు. వెస్టిండీస్‌తో జరిగే మ్యాచ్‌లో అభిషేక్ శర్మకు విశ్రాంతినిచ్చి, వైభవ్ సూర్యవంశీ, సంజు శాంసన్‌లను ఓపెనర్లుగా ఆడించాలని సూచించాడు. భారత టీ20 జట్టులో ఓపెనింగ్ స్థానాల కోసం అభిషేక్ శర్మ, సంజు శాంసన్, వైభవ్ సూర్యవంశీ మధ్య పోటీ నెలకొంది. అభిషేక్‌కు వరుసగా అవకా శాలు దక్కుతుండగా.. మిగతా ఆటగాళ్ల విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ మార్పులు చేస్తోంది. ఈ ధోరణి ఆటగాళ్ల ఆత్మవిశ్వాసంపై ప్రభావం చూపుతోందని శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు. జూన్-జులైలో ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు వైభవ్ ఎంపికయ్యాడు. తొలుత సంజు శాంసన్‌కు అవకాశాలు దక్కాయి. అయితే, ఐర్లాండ్‌తో పాటు ఇంగ్లాండ్‌తో తొలి టీ20లోనూ అతడు ఆశించిన స్థాయిలో రాణించ లేదు. ఆ తర్వాత రెండో టీ20లో వైభవ్ అంతర్జా తీయ అరంగేట్రం చేశాడు. ఆ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఆడి 14, 13, 15 పరుగులు సాధించాడు. అనంతరం జింబాబ్వే పర్యటనలో 50, 20, 81 పరుగులతో మెరిశాడు.వైభవ్ ఆత్మవిశ్వాసాన్ని భారత జట్టు పూర్తిగా దెబ్బతీసిందని శ్రీకాంత్ వ్యాఖ్యా నించాడు. వెస్టిండీస్ లాంటి జట్టుతో జరిగే మ్యాచ్‌లో అతడికి అవకాశం ఇవ్వాలని సూచించాడు. అభిషేక్ శర్మకు విశ్రాంతినిచ్చి, వైభవ్, సంజు శాంసన్‌లను ఓపెనర్లుగా ఆడించవచ్చని పేర్కొన్నాడు.సంజు శాం సన్ ప్రదర్శనలో నిలకడ కొరవడుతోందని శ్రీకాంత్ అన్నాడు. 2026 టీ20 ప్రపంచకప్ విజయంలో కీలక ఇన్నింగ్స్‌లు ఆడిన అతడు, ఆ తర్వాత మళ్లీ ఫామ్ కోల్పోయాడని పేర్కొన్నాడు. అభిషేక్ శర్మ ఆటలో ఇలాంటి తీవ్ర హెచ్చుతగ్గులు కనిపించవని వ్యాఖ్యానించాడు.

ప్రిన్స్ విలియమ్‌తో కలిసి క్రికెట్ ఆడిన గంగూలీ, రహానే.. బకింగ్‌హామ్ ప్యాలెస్ ముందు ఆసక్తికర దృశ్యం!



భారత క్రికెట్ మాజీ కెప్టెన్లు సౌరవ్ గంగూలీ, అజింక్య రహానే... బ్రిటన్ యువరాజు ప్రిన్స్ విలియమ్‌తో కలిసి క్రికెట్ ఆడారు. లండన్‌లోని ప్రఖ్యాత బకింగ్‌హామ్ ప్యాలెస్ వెలుపల ఉన్న 'ది మాల్' రోడ్డుపై మంగళవారం ఈ ఆసక్తికరమైన స్నేహపూర్వక మ్యాచ్ జరిగింది. పర్యావరణ పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక 'ఎర్త్‌షాట్ ప్రైజ్' అవార్డులపై అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ టెన్నిస్ బాల్ క్రికెట్ మ్యాచ్‌లో వెస్టిండీస్ దిగ్గజం బ్రియన్ లారా, ఇంగ్లండ్ స్టార్లు జో రూట్, హ్యారీ బ్రూక్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కోసం రాజప్రాసాదం ముందున్న ప్రధాన రహదారిపై కాసేపు ట్రాఫిక్‌ను కూడా నిలిపివేయడం విశేషం. పర్యావరణ పరిరక్షణ అనే గొప్ప లక్ష్యం కోసం ప్రపంచ ప్రఖ్యాత క్రికెటర్లు, రాజకుటుంబీకులు కలిసి బ్యాట్ పట్టడం అందరినీ ఆకట్టుకుంది.ఇటీవలే అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అజింక్య రహానే, ఈ అనుభవం ఎంతో గుర్తుండిపోతుందని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. క్రికెట్ అనేది అందరినీ ఎలా ఏకం చేస్తుందో, అలాగే భూగ్రహం భవిష్యత్తు కోసం మనం దరిపై ఉన్న బాధ్యత గురించి ప్రిన్స్‌తో చర్చించినట్లు ఆయన తెలిపారు. ప్రిన్స్ విలియమ్ చాలా స్నేహపూర్వకంగా, నిరాడంబరంగా ఉన్నారని సౌరవ్ గంగూలీ ప్రశంసించారు.ఏమిటీ ఎర్త్‌షాట్ ప్రైజ్? పర్యావరణ రంగంలో ఎదురవుతున్న తీవ్రమైన సవాళ్లకు వినూత్న పరిష్కారాలు కనుగొనే వ్యక్తులు, సంస్థలను ప్రోత్సహించేందుకు ప్రిన్స్ విలియమ్ 2020లో 'ఎర్త్‌షాట్ ప్రైజ్'ను ప్రారంభించారు. ఈ అవార్డు కింద ఐదు కేటగిరీలలో విజేతలకు ఒక్కొక్కరికీ 1 మిలియన్ పౌండ్ స్టెర్లింగ్ (దాదాపు రూ. 10 కోట్లకు పైగా) చొప్పున బహుమతి అందిస్తారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుల ఆరవ ఎడిషన్ నవంబర్ 17న ముంబైలో జరగనుంది. భారత్‌లో ఈ కార్యక్రమం జరగడం ఇదే తొలిసారి.

ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ల హవా

శ్రేయస్ అయ్యర్‌కు కెరీర్ బెస్ట్ ర్యాంక్!



భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో తన కెరీర్‌లోనే అత్యుత్తమ ర్యాంకును అందుకున్నాడు. వెస్టిండీస్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన అయ్యర్, మూడు స్థానాలు ఎగబాకి నాలుగో ర్యాంకును కైవసం చేసుకున్నాడు. లక్నో వేదికగా జరిగిన సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో తన తొలి టీ20 అంతర్జాతీయ శతకాన్ని నమోదు చేయడం అతడి ర్యాంకు భారీగా పెరగడానికి కారణమైంది. అయ్యర్ రాకతో టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్-4లో ముగ్గురు భారత ఆటగాళ్లు చోటు దక్కించుకోవడం విశేషం. ఇషాన్ కిషన్ అగ్రస్థా నంలో కొనసాగుతుండగా, అభిషేక్ శర్మ రెండో స్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ కెప్టెన్ సాహిబ్జాదా ఫర్హాన్ మూడో స్థానంలో నిలిచాడు. ఇదే సిరీస్‌లో రాణించిన మరో భారత ఆటగాడు సంజూ శామ్సన్ కూడా నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని 27వ ర్యాంకుకు చేరుకున్నాడు. ఇక బౌలింగ్ విషయానికి వస్తే.. భారత్‌తో సిరీస్‌లో రాణించిన వెస్టిండీస్ ఆటగాడు రోస్టన్ చేజ్ 24 స్థానాలు ఎగబాకి 23వ ర్యాంకులో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలోనూ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని మూడో స్థానానికి చేరుకున్నాడు. పాకిస్థాన్ బౌలర్ నల్మాన్ మీర్జా 14వ స్థానానికి, సయీం అయూబ్ 54వ స్థానానికి మెరుగుపడ్డారు. టెస్టుల్లోనూ కీలక మార్పులు దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 214 పరుగుల తేడాతో విజయం సాధించడంతో టెస్టు ర్యాంకింగ్స్‌లోనూ పలు మార్పులు చోటుచేసుకున్నాయి.

ప్రభాస్ 'రాజాసాబ్' సినిమా ఫెయిల్ కావడానికి కారణం ఇదే

నిర్మాత విశ్వప్రసాద్





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కిన హారర్ కామెడీ 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించకపోవడానికి గల కారణాలను ఆ చిత్ర నిర్మాత, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ స్వయంగా వెల్లడించారు. సంక్రాంతి వంటి పోటీ ఉన్న సీజన్‌లో సినిమాను విడుదల చేయడమే తాము చేసిన ప్రాథమిక తప్పిదమని ఆయన స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో నిర్వహించిన 'గరివిడి లక్ష్మి' ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా 'ది రాజా సాబ్' ఫలితంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. "సంక్రాంతి సీజన్‌లో రావడం మేము చేసిన ప్రాథమిక తప్పు. వేరే సమయంలో విడుదలై ఉంటే ఫలితం కచ్చితంగా మరోలా ఉండేది" అని ఆయన అన్నారు.కేవలం విడుదల సమయమే కాకుండా మరికొన్ని కారణాలు కూడా సినిమా ఫలితాన్ని ప్రభావితం చేశాయని విశ్వప్రసాద్ అంగీకరించారు. "సినిమా విడుదల రోజు ప్రీమియర్ షోలు ఆలస్యమయ్యాయి. దానికి తోడు, మేము టికెట్ ధరలు కూడా పెంచాలని ప్రయత్నించాం. మా సంస్థ తరఫున టికెట్ ధరలు పెంచడం అదే మొదటిసారి. ఆ నిర్ణయం తీసుకుని ఉండాల్సింది కాదు. దీనివల్ల ప్రేక్షకులు ఇబ్బంది పడ్డారు, నిరాశకు గురయ్యారు" అని ఆయన వివరించారు. మారుతి దర్శకత్వంలో రూ. 400 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించిన 'ది రాజా సాబ్', ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 208 కోట్లు మాత్రమే వసూలు చేసింది. ప్రభాస్ స్టార్‌డమ్ ఉన్నప్పటికీ, ఈ చిత్రం ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. అయితే, ఈ సినిమా ఫలితం గురించి మాట్లాడటం తన మూడ్‌ను పాడుచేయలేదని, తాము ప్రస్తుతం సంతోషంగానే ఉన్నామని విశ్వప్రసాద్ పేర్కొన్నారు.

బాలీవుడ్ ఇండస్ట్రీలో 'హిందూ ఫోబియా' ఉంది

ఏక్తా కపూర్



ప్రముఖ బాలీవుడ్ నిర్మాత ఏక్తా కపూర్ సినీ పరిశ్రమపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్ ఇండస్ట్రీలో 'హిందూ ఫోబియా' (హిందూ వ్యతిరేకత) బలంగా పాతుకుపోయిందని ఆమె ఆరోపించారు. ఇటీవల తన కొత్త చిత్రం 'ది వాన్' ప్రమోషన్‌లో భాగంగా రణ్‌వీర్ అలహాబాదియా పాడ్‌కాస్ట్‌లో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పాశ్చాత్య ఫాంటసీ, యానిమేషన్ చిత్రాలను పరిశ్రమ తేలికగా అంగీకరిస్తుందని, కానీ భారతీయ జానపద కథలు, పురాణాలు, సంస్కృతి ఆధారంగా సినిమాలు తీస్తే మాత్రం అసౌకర్యంగా ఫీలవుతుందని ఏక్తా కపూర్ అన్నారు. తన కెరీర్ ప్రారంభంలో నుదుట బొట్టు, చేతికి ధాగా (దారం) కట్టుకున్నందుకు తనను చాలామంది వింతగా చూశారని, 'తాంత్రికురాలు', 'ఫ్రీక్' అని పిలిచారని ఆమె గుర్తుచేసుకున్నారు. ఒకసారి గుడి నుంచి నేరుగా క్లబ్‌కు వెళ్లినప్పుడు కొందరు ఆశ్చర్యపోయారని, మత విశ్వాసాలు, ఆధునిక జీవనశైలి రెండూ కలిసుండకూడదా అని తాను ప్రశ్నించినట్లు ఏక్తా తెలిపారు. అయితే, ఇప్పుడు భారతీయ జానపద కథలకు ఆదరణ పెరగడం సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

నాకు కిడ్నీ వ్యాధి లేదు.. ఆరోగ్యంగా ఉన్నా: నటుడు గౌతమ్ రాజు వివరణ

ప్రముఖ సినీ నటుడు గౌతమ్ రాజు తన ఆరోగ్యంపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. తనకు కిడ్నీ సంబంధిత వ్యాధి ఉందని ఓ సినిమా మ్యాగజైన్ ప్రచురించిన వార్తపై తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేశారు. తాను పూర్తి ఆరోగ్యంగా ఉన్నానని స్పష్టం చేస్తూ ఓ వీడియో ప్రకటన విడుదల చేశారు.ఒక సినిమా మ్యాగజైన్ ఫేస్‌బుక్ ఖాతాలో గౌతమ్ రాజు ఆరోగ్యంపై ఓ పోస్ట్ పెట్టారు. ఆయన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని అందులో పేర్కొన్నారు. ఈ వార్తపై గౌతమ్ రాజు స్పందిస్తూ, "నేను పూర్తి ఆరోగ్యంగా ఉన్నాను. సినిమాలు, సీరియళ్లలో నటిస్తూ సంతోషంగా ఉన్నాను. ఆ మ్యాగజైన్‌కు నేనెప్పుడూ ఇంటర్వ్యూ ఇవ్వలేదు. నాపై వచ్చిన ఈ తప్పుడు వార్త వల్ల నా స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆందోళన చెందుతున్నారు" అని తెలిపారు. అంతేకా కుండా, తాను 200 సినిమాల్లో నటించినా చెప్పుకోదగ్గవి ఏవీ లేవని ఆ పోస్టులో రాయడాన్ని కూడా ఆయన తప్పుబట్టారు. 'ఘరానా మొగుడు', 'వినోదం', 'ప్రేమకు వేళాయెరా' వంటి ఎన్నో మంచి చిత్రాల్లో నటించానని గుర్తుచేశారు.ఈ సందర్భంగా సదరు మ్యాగజైన్ ఎడిటర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. "దయచేసి ఆ తప్పుడు పోస్టును వెంటనే తొలగించి, మీ తప్పును సరిదిద్దుకోండి. ఎవరైనా అనారోగ్యంతో ఉంటే వారికి సాయం చేయాలి కానీ, నిర్ధారించుకోకుండా ఇలాంటి వదంతులు సృష్టించడం సరికాదు" అని హితవు పలికారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com